Dr. Siri's

The Last Meal at Sagarika

# దీ లాస్ట్ మీల్ ఎట్ సాగరిక

# ది లాస్ట్ మీల్

# ఎట్

# సాగరిక......

డా॥ సిరి

# ది లాస్ట్ మీల్
# ఎట్
# సాగరిక......

డా॥ సిరి


ప్రథమ ముద్రణ : 2011

ప్రతులు : 1,000

వెల : రూ॥ 225/-

ప్రతులకు : **శశిరామ్ పబ్లికేషన్స్,**
28-813, విద్యానగర్, ఎ.పి.హెచ్.బి. కాలనీ,
మిర్యాలగుడ, నల్గొండ జిల్లా - 508 207

ముద్రణ : **వివేక్ ఆర్ట్ ప్రింటర్స్**
విద్యానగర్, ఎ.పి.హెచ్.బి షాప్ నెం. 12,
ఉస్మానియా యూనివర్సిటి రోడ్,
హైదరాబాద్ - 44.
సెల్ : 9963111095

# నా మాట

ఈ జగమంతా ప్రేమమయమని విన్నాను. జగం గురించి నాకు తెలియదు కానీ, నా తల్లిదండ్రులు, తోబుట్టువులు, స్నేహితులు పంచే ప్రేమ ముందు జగమే చిన్నదనిపిస్తుంది. 'ప్రేమ'యే రూపంలోనైనా ఉండొచ్చు. ఎన్ని రూపాల్లో ఉన్నా, అది చాలా శక్తిమంతమైంది, గొప్పది. అలాంటి 'ప్రేమ' గురించి వ్రాయడానికి నా శక్తి సరిపోదని నాకు తెలుసు. కానీ, 'ప్రేమ' ఉంటే తప్పదుగా... అందుకే ఈ చిన్ని ప్రయత్నం.

నాకు ప్రేమపంచిన నా వాళ్ళకు అంకితమిస్తూ......

డా॥ సిరి

Copyrights reserved © 2011 by Dr. Siri

All Rights Reserved. No part of this book may be used or reproduced in any manner whatsoever without written permission. Copying or reproducing of this coverpage or content is a punishable act.

"**కో**మల్, కొంచెం బ్యాగు తెచ్చి ఇక్కడ పెట్టు"

"రేపు పెడతాలే మంజూ. ఈ రోజుకు నన్ను కొంచెం రెస్ట్ తీసుకోనివ్వు ప్లీజ్".

"అలా అంటే ఎలా కోమల్? రేపు మనిద్దరికి ఎన్ని పనులున్నాయో మర్చిపోయావా? అదీకాక చాలా లగేజ్ తీసుకొచ్చాము. ఒక కారైనా మాట్లాడమంటే మాట్లాడలేదు. బస్సు వాడేమో హడావుడిగా బస్సు కదిలించాడు. అసలు, మన బ్యాగులన్నీ ఉన్నాయో లేదో ఇప్పుడైనా చూసుకోకపోతే ఎలా?"

"సరే భార్యామణీ, నేను అన్ని చూస్తాను కానీ, నువ్వు తొందరగా వెళ్లి, నాకో స్ట్రాంగ్ కాఫీ పెట్టు".

"చాలా అలసిపోయానండీ, రెండు నిమిషాల్లో స్నానం చేసి వచ్చి కాఫీ పెడతాను, సరేనా .రెండు నిమిషాలు ప్లీజ్".

"మరీ నువ్వింతగా బ్రతిమాలుతుంటే కాదంటానా? అలాగే కానివ్వు".

"ఈలోగా మీరు ఏంచేస్తారు?"

"కొంచెం రిలాక్స్ అవుతా".

"ఆహా, అలాగా! కాఫీ తాగాక పూర్తిగా రిలాక్స్ అవ్వొచ్చు కానీ, ముందు లగేజ్ చెక్ చేయండి". నవ్వుతూ శ్రీవారికి ఆర్డర్ జారీచేసి వెళ్లాను.

కోమల్‌కు అయితే, రెండు నిమిషాల్లో వస్తానని చెప్పాను కానీ, నేను స్నానం చేసి వచ్చేటప్పటికి పదిహేను నిమిషాలకు పైనే పట్టిందని, నీటుగా సర్దివున్న రూం చెప్పింది.

"ఏంటీ, మంజుగారు హ్యాపియేనా?" కోమల్ నా వెనుక నుండి వచ్చి అన్నాడు.

“థ్యాంక్స్ కోమల్, చాలా కష్టపడ్డావు కూర్చో. ఇప్పుడే నీకో స్ట్రాంగ్ కాఫీ తీసుకొస్తా”నంటూ వంటగదివైపు వెళ్ళబోయాను.

“ఇప్పుడొద్దులే మంజూ. నేను స్నానం చేసి వచ్చాక ఇద్దువు కానీ. ఈలోపు నీకు తాగాలనిపిస్తే తాగేయ్. నాకోసం వెయిట్ చెయ్యకు. నువ్వు చాలా అలసిపోయావ్ కదా”.

కోమల్ ఇలా మాట్లాడితే నాకు చాలా నచ్చుతుంది. ఎప్పుడూ ఇంతే కేరింగ్‌గా, ప్రేమగా అవతలి వాళ్ళకు ఇబ్బంది కలిగించకుండా, ఇతరుల ఇబ్బందిని అర్థం చేసుకుంటూ, ముఖ్యంగా నా పట్ల చూపించే ప్రేమ, ఆప్యాయత, ఎప్పుడూ నన్ను ధనవంతురాలిగానే ఉంచుతాయి. ‘ప్రేమ’ అనే అపురూపమైన ధనం కలిగిన ఐశ్వర్యవంతురాలిని చేస్తాయి. కోమల్‌ని నాకిచ్చి పెళ్ళి చేసేటప్పుడు మావాళ్ళు తనలో ఏం చూసి నాకిచ్చారో నాకు తెలియదు. అసలు ఏం నచ్చి నేను కోమల్‌ని పెళ్ళాడానో నాకు తెలియదు. కానీ మావాళ్ళు సరైన నిర్ణయం తీసుకున్నారని నాకు తెలియడానికి ఎన్నో రోజులు పట్టలేదు. పెద్దలు కుదిర్చిన వివాహం పట్ల నాకు సరైన అభిప్రాయం ఉండేది కాదు మొదట్లో. కోమల్‌ను చూశాకే నాకు అర్థమైంది వివాహం పెద్దలు కుదిర్చినదా, ప్రేమ వివాహమా అనేది కాదు ముఖ్యం, అర్థం చేసుకునే మనసుంటే ప్రేమను పంచే మనిషుంటే అది ఏ వివాహమైనా ఆనందదాయకమేనని, వాళ్ళు కలకాలం సంతోషంగా కలిసి ఉంటారని. చాలా మంది నన్ను అదృష్టవంతురాలిని అంటారు. ఎందుకో అర్థం అయ్యేది కాదు. కానీ కోమల్ నా జీవితంలోకి వచ్చాక, అదృష్టం అంటే ఏంటో నిజంగా తెలిసింది. అసలు కోమల్ నా......

“ఏంటి మంజు, ఏదో ఆలోచిస్తునట్టున్నావ్, నాగురించే కదూ?”.

“అదేం లేదు. నాకు మీరు తప్ప ఇంకెవరూ లేరా ఏంటీ? నేను మీ గురించి ఆలోచించట్లేదు”.

“అవునా, ఇంకా నా గురించేమో అనుకున్నాను. అయినా నాకు అంత అదృష్టం లేదులే. దేవుడా! చూశావా నా భార్య కూడా నా గురించి ఆలోచించడం

లేదు. అందుకే నాకోసం ఇంకో అందమైన అమ్మాయిని చూసి పెట్టవా, ప్లీజ్. ఆమె నా గురించి ఆలోచించకపోయినా ఫర్వాలేదు. నేను ఆమెను, చూస్తూనే బ్రతికేంత అందం తనకిచ్చి పంపు. నాకది చాలు".

"నేను ఆలోచించకపోతే, వెంటనే దేవున్ని ఇంకో అమ్మాయి కావాలని కోరుకుంటావా? నువ్విలా చేస్తావని నేను అనుకోలేదు కోమల్? ఐ హేట్ యూ....."

"నువ్వు కూడా ఇలా చేస్తావని నేను అనుకోలేదు మంజు. ఐ హేట్ యూ....."

"నేను ఏం చేశాను?" అయోమయంగా అడిగాను.

"ఏం చేశావో నీకు తెలియదా?"

"ఏం చేశాను? ఏం చేశానో నువ్వే చెప్పు".

"అబద్ధం చెప్పావు".

"అబద్ధం చెప్పానా, నేనా? నేనేం అబద్ధం చెప్పలేదు".

"నా గురించి ఆలోచిస్తూ కూడా, ఆలోచించట్లేదు అనడం అబద్ధం కాదా?" నా కళ్ళలోకి సూటిగా చూస్తూ కళ్ళెగరేస్తూ అడిగాడు.

"అదీ – అదీ" ఏం చెప్పాలో అర్థం కాక నసిగాను.

"నాకు తెలుసు, నా మంజు నా గురించే ఆలోచిస్తుందని. ఇందాక, 'నాకు మీరు తప్ప ఇంకెవరూ లేరా?' అన్నావు కదా, నాకు మాత్రం, మీ కంటే ఇంకెవరూ లేర'నట్లు వినిపించింది. నిజమే కదా..." నా చుబుకాన్ని ఎత్తుతూ అడిగాడు. ఇక చేసేదేముందని, ఎంత అపినా దాగని నా ప్రేమ, చిన్న చిరునవ్వులా నా పెదవిపై చేరింది.

"నేను చెప్పింది నిజమని, నీ చిరునవ్వే చెబుతోంది".

"చాలా పెద్ద విషయం తెలుసుకున్నారుకానీ, కాఫీ పెట్టాలా వద్దా?"

"కాఫీ త్రాగేసి, కాస్త రిలాక్స్ అయ్యి, బయటకు వెళ్ళి డిన్నర్ చేసి వద్దాం సరేనా?"

"సరే మీ ఇష్టం".

* * *

"మంజూ, అక్కడ కూర్చుందామా?"

"ఊ – "

"ఏం కావాలో చెప్పు."

"ఈ సారికి మీరే చెప్పిండి."

"రెండు బటర్ నాన్స్, ఆలు మటర్ కర్రీ, సరేనా?"

"మీ ఇష్టం అన్నాగా..."

"ఏయ్ మంజూ, అటు చూడు, రెస్టారెంట్‌లో కార్నర్ టేబుల్. ఖచ్చితంగా ఎవరో లవర్స్ వచ్చి, అక్కడ కూర్చుంటారు చూడు. అసలు సగం లవ్‌స్టోరీస్ జరిగేది ఇలాంటి చోట్లనే. మోస్ట్ ఆఫ్ ది లవర్స్‌కి మీటింగ్ ప్లేసులు ఇలాంటివే. 'అదిగో.... అంటూనే ఉన్నాగా, అటు చూడూ వాళ్ళు ఖచ్చితంగా లవర్సే'. అక్కడే వచ్చి కూర్చుంటారు చూడు".

కోమల్ అన్నట్లుగానే, వాళ్ళు రెస్టారెంట్‌లో ఉన్న అన్ని టేబుల్స్ వదిలి అక్కడే వచ్చి కూర్చున్నారు. వాళ్ళు ప్రేమికులేనని, వాళ్ళ మాటలే చెబుతున్నాయి.

"అరె – కోమల్, వాళ్ళను చూసి అంత కరెక్ట్‌గా ఎలా చెప్పగలిగావ్?" ఆశ్చర్యంగా అడిగాను.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1398**

*** * ***

**Read other books by Dr. Siri @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.Siri&id=492**